# e-News Letter




అవార్డును స్వీకరిస్తున్న అడిషనల్ కమిషనర్ షాహిద్ మసూద్

బల్దియాకు స్కోచ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ - 2016

## అవార్డు ప్రదానం

వరంగల్‌సిటీ, నమస్తే తెలంగాణ : దేశంలో ఈ- ఆఫీస్ అమలులో ముందున్న వరంగల్ మహానగర పాలక సంస్థకు ప్రముఖ స్కోచ్ సంస్థ 'స్కోచ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్- 2016' అవార్డును ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా గురువారం హైదరాబాద్‌లో స్కోచ్ సంస్థ 45వ సమ్మిట్‌లో అవార్డును సంస్థ ప్రతినిధులు అందచేశారు. బల్దియా అడిషనల్ కమిషనర్ షాహిద్ మసూద్ అవార్డును అందుకున్నారు. స్వయంగా కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అవార్డు స్వీకరణకు రావాల్సిందిగా సంస్థ ప్రతినిధులు ఆహ్వానించగా పని ఒత్తిడిలో ఆయన హాజరుకాలేదు. దీంతో అడిషనల్ కమిషనర్ అవార్డును స్వీకరించారు.

Fri, 09 September 2016
epaper.namasthetelangaana.com/c/13072064

## గ్రేటర్‌కు స్కోచ్ అవార్డు

**కార్పొరేషన్, న్యూస్‌టుడే:** ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఆధునిక సేవల కోసం వరంగల్ మహా నగరపాలక సంస్థ ఇ-ఆఫీస్ అందుబాటులోకి తెచ్చింది. కాగిత రహిత సేవలందించేందుకు కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ కృషి చేశారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ సేవలు బెస్ట్‌గా ఉన్నాయని స్కోచ్ ఆర్డ్ ఆఫ్ మెరిట్ అవార్డు-2016కు ఎంపిక చేశారు. గురువారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో స్కోచ్ సమ్మిట్ జరిగింది. వరంగల్ మహా నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ షాహిద్ మసూద్ స్కోచ్ అవార్డును స్వీకరించారు.




అవార్డు అందుకుంటున్న అదనపు కమిషనర్ షాహిద్ మసూద్

## 'స్కోచ్' అవార్డు అందుకున్న అడిషనల్ కమిషనర్

వరంగల్ అర్బన్ : స్కోచ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ అవార్డు-2016ను గ్రేటర్ అడిషనల్ కమిషనర్ షాహిద్ మసూద్ అందుకున్నారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన హెచ్ఐసీసీ 45వ స్కోచ్ సమ్మిట్‌లో ఆయన అవార్డు స్వీకరించారు. అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, కాగిత రహిత సేవలను సులభంగా, వేగంగా ఈ-ఆఫీస్ ద్వారా అందిస్తున్న గ్రేటర్‌కు ఇటీవల సదరు సంస్థ అవార్డును ప్రకటించింది. అవార్డును స్వీకరించాలని గ్రేటర్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు ఆహ్వానం అందగా.. ఆయనకు బదులుగా అడిషనల్ కమిషనర్ షాహిద్ మసూద్ సమ్మిట్‌కు హాజరై అవార్డును అందుకున్నారు.




అవార్డు అందుకుంటున్న షాహిద్ మసూద్

సాక్షి
Fri, 09 September 2016
epaper.sakshi.com/c/13072506

నమస్తే తెలంగాణ
హమారా వరంగల్
I | శుక్రవారం, 09 సెప్టెంబర్ 2016 |





విగ్రహాన్ని చెరువులో నిమజ్జనం చేస్తున్న మేయర్

# నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు చేయాలి..

## మేయర్ నన్నపునేని నరేందర్.. అధికారులతో కలిసి పరిశీలన..

వరంగల్‌సిటీ, నమస్తేతెలంగాణ, సెప్టెంబర్ 8 : నగరంలో గణేశ్ నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని మేయర్ నన్నపునేని నరేందర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి నగరంలోని నిమజ్జన ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. అక్కడిక్కడే అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేసే బంధం చెరువు, పద్మాక్షి గుండం, సిద్ధేశ్వర గుండం, రంగసముద్రం (ఉర్సు చెరువు), బెస్తం చెరువు, గుండు చెరువును పరిశీలించారు. గతంలో కంటే ఈసారి ఏర్పాట్లు బాగుండాలని ఆదేశించారు. నిమజ్జనానికి ఒక్కరోజు ముందే ఏర్పాటు పూర్తి చేయాలన్నారు.నిమజ్జనంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్థానిక కార్పొరేటర్ల సలహాలు పరిగణలోకి తీసుకొని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**అన్నిచోట్ల లైటింగ్, క్రేన్లు..**

వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రతిచోట్ల లైటింగ్, క్రేన్లు సరిపడేలా ఏర్పాటు చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. నగరంలో 9 చోట్ల నిమజ్జనం చేసేందుకు బల్దియా అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. అయితే మేయర్ పరిశీలన అనంతరం బంధం చెరువు వద్ద రెండు క్రేన్లు ఏర్పాటు చేయాలని, రంగసముద్రం వద్ద రెండు క్రేన్లు, బెస్తం చెరువు, గుండు చెరువుల వద్ద క్రేన్లను ఏర్పాటు చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. గతంలో మాదిరిగానే చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద 4, కోట చెరువు వద్ద 3 , కట్టమల్లన్న చెరువు వద్ద 1, సిద్ధేశ్వర గుండం వద్ద 2 క్రేన్లను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు మేయర్‌కు వివరించారు.

**సీసీ కెమెరాలతో నిఘా..**

విగ్రహాల నిమజ్జన ప్రాంతాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మేయర్ నరేందర్ భావిస్తున్నారు. అందులో భాగంగానే ఆయా ప్రాంతాలను పరిశీలించిన మేయర్ అనంతరం పోలీస్ అధికారులతో మాట్లాడారు. పోలీసులు సూచించిన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆయన బల్దియా అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ అంతా పోలీసులు చూసుకోవాలన్నారు. రెండు రోజుల్లో ప్రాంతాలను గుర్తించి జాబితాను బల్దియా అధికారులకు అందజేయాలని మేయర్ సూచించారు. నిమజ్జన పర్వంలో మొదటిసారిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిఘా పెంచనున్నారు.

**రూ.40 లక్షలతో ఏర్పాట్లు..**

గణేశ్ నిమజ్జనానికి రూ.40లక్షలతో ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు మేయర్‌కు వివరించారు. రూ.33.17 లక్షలతో రోడ్ల ప్యాచ్‌వర్క్‌లు, బారికేడ్లు, ఇతరు పనులు చేపడున్నట్లు తెలిపారు. అలాగే రూ.7.48 లక్షలతో లైటింగ్ ఏర్పాట్లు చేయనున్నామని వివరించారు. 9 నిమజ్జన కేంద్రాలతో పాటు విలీన గ్రామాల్లో లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వివరించారు.

ఆయా కార్యక్రమాల్లో మేయర్‌తో పాటు డిప్యూటీ మేయర్ ఖాజాసిరాజొద్దీన్, కమిషనర్ సర్ఫరాజ్‌అహ్మద్, ఆర్డీవో వెంకట మాధవరావు, ఎస్ఈ అబ్దుల్ రహెమాన్, డీఈలు మనోహర్‌రావు, ప్రభాకర్‌రావు, లక్ష్మారెడ్డి, ఏసీపీ సురేంద్రనాథ్, శోభన్‌కుమార్, ఇరిగేషన్, ఎన్పీడీసీఎల్ అధికారులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు చేయండి

**ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలి**

**మేయర్ నన్నపునేని నరేందర్**



చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మేయర్, కమిషనర్, ఇతర అధికారులు

**కార్పొరేషన్:** నగరంలో వినాయక నిమజ్జనం పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని మేయర్ నన్నపునేని నరేందర్ అధికారులను ఆదేశించారు. గురువారం మేయర్, కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, అన్ని విభాగాల అధికారులు, దేవాదాయ, ఇరిగేషన్, రోడ్లు, భవనాల శాఖ, గ్రామ పంచాయతీ, పోలీసు, అగ్ని మాపక శాఖ, ట్రాన్స్‌కో, మత్స్య, ఎక్సైజ్ శాఖల అధికారులతో కలిసి నగరంలో వినాయక నిమజ్జనం చేసే చెరువులు, ప్రధాన రోడ్లు, మార్గాలను పరిశీలించారు. బంధం చెరువు, పద్మాక్షి గుండం, సిద్దేశ్వర గుండం, రంగ సముద్రం, బెస్తం చెరువు, ఫోర్ట్ వరంగల్ గుండు చెరువు, గొర్రెకుంట కట్ట మల్లన్న చెరువు, చిన్న వడ్డేపల్లి, కోట చెరువులను పరిశీలించి ఏర్పాట్లపై సూచనలు చేశారు. చెరువుల విస్తీర్ణం, ఇతర అంశాలకు అనుగుణంగా నిమజ్జనానికి అనువైన పక్కా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. బారికేడ్ల నిర్మాణం, సరిపడేంత లైటింగ్ ఉండేలా జాగ్రత్త పడాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్, ఏసీపీ సురేందర్ నాథ్, శోభన్‌కుమార్, ఆర్డీవో వెంకట మాధవరావు, మత్స్యశాఖ ఉపసంచాలకులు శ్రీనివాస్, ఎస్ఈ అబ్దుల్ రహీమాన్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 09 September 2016
epaper.andhrajyothy.com/c/13072760

# గణేష్ నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు

- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు
- పర్యవేక్షించిన గ్రేటర్ మేయర్, కమిషనర్



చిన్నవడ్డేపల్లి చెరువులో గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న మేయర్



ఉర్సు రంగసముద్రం చెరువును పరిశీలిస్తున్న మేయర్ నరేందర్, అధికారులు

తెలుసుకున్నారు. నిమజ్జనం కోసం సరైన ఏర్పాటులు చేయాలని, విద్యుత్ లైట్లు, బారికేడ్ల ఏర్పాటు పనులను గడువులోగా పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే, మార్గమధ్యలో ఇరువైపులా జంగిల్ కటింగ్ చేయాలని, సరిపడా క్రేన్లు ఏర్పాటుచేయాలని, రోడ్లపై గుంతలు పూడ్చాలని ఆదేశించారు. ఇంకా ఆయా శాఖల ఆధ్వర్యంలో తెప్పల ఏర్పాటు, వైద్యశిబిరాలు, తాగునీరు పంపిణీ, బందోబస్తు, అగ్నిమాపక యంత్రాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మేయర్ తెలిపారు. అలాగే, నిమజ్జనంలో భాగంగా అధికారులకు స్వచ్ఛంద సంస్థల బాధ్యులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ చిన్నవడ్డేపల్లి చెరువులో మట్టి వినాయకుని ప్రతిమను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో వరంగల్ ఆర్డీఓ వెంకటమాధవ రావు, ఏసీపీలు సురేంద్రనాథ్, శోభన్‌కుమార్, మత్స్య శాఖ ఉప సంచాలకుడు శ్రీనివాస్, బల్దియా ఎస్ఈ అబ్దుల్ రహమాన్, డిప్యూటీ కమిషనర్ ఇంద్రసేనారెడ్డి, ఇన్‌చార్జి ఎంహెచ్ఓ సాధనాల సంధ్య, కార్పొరేటర్ మేడిది రజిత, నాయకులు మేడిది మధుసూదన్, సంజయ్‌బాబు, కొంతం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Fri, 09 September 2016
epaper.sakshi.com/c/13072557




## 'గ్రేటర్' కు స్కోచ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ -2016 అవార్డు

కార్పొరేషన్: గ్రేటర్ వరంగల్‌కు స్కోచ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ -2016 అవార్డ్ వచ్చింది. ఈ అవార్డును స్కోచ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు గురువారం హైదరాబాద్ హైటెక్ సిటీలోని హెచ్ఐసీసీ కాంప్లెక్స్‌లో 45వ స్కోచ్ సమ్మిట్‌లో అందజేశారు. అదనపు కమిషనర్ షాహిద్ మసూద్ కార్యక్రమానికి హాజరై అవార్డును స్వీకరించారు. సమాచార సాంకేతిక రంగాల్లో వచ్చిన మార్పులతో గ్రేటర్ కార్పొరేషన్ కార్యాలయంలో ఈ-ఆఫీస్ ద్వారా పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఫైళ్లను సులభంగా, వేగంగా పరిష్కరిస్తున్నందుకు ప్రఖ్యాత స్కోచ్ ఆర్డ్ ఆఫ్ మెరిట్-2016 అవార్డు వరంగల్‌కు దక్కింది.

అవార్డును స్వీకరిస్తున్న అదనపు కమిషనర్ షాహిద్ మసూద్

ఆంధ్రజ్యోతి Fri, 09 September 2016
epaper.andhrajyothy.com/c/13072772

# గణేశ్ నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు

## చెరువులను పరిశీలించిన మేయర్, కమిషనర్

**కార్పొరేషన్, న్యూస్‌టుడే:** మహా నగరంలో తొమ్మిది చెరువుల్లో గణేశ్ నిమజ్జనం జరుగుతుంది. ఇందుకోసం విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లుగా మహా నగరపాలక సంస్థ మేయర్ నన్నపునేని నరేందర్ తెలిపారు. గురువారం సాయంత్రం మేయర్ నరేందర్, ఉప మేయర్ ఖాజా సిరాజుద్దీన్, కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రెవెన్యూ, మత్స్య శాఖ, దేవాదాయ శాఖ, రహదారులు, భవనాల శాఖ, టీఎస్ఎన్పీడీసీఎల్, పోలీస్, ఎక్సైజ్ శాఖలు, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ అధికారులు నగరంలో పర్యటించారు. కాజీపేట బంధం చెరువు నుంచి మొదలు పెట్టి, ములుగురోడ్ కోట చెరువు వరకు తిరిగారు. ఈ సందర్భంగా మేయర్ నరేందర్ మాట్లాడుతూ పాలకవర్గం ఏర్పడిన తర్వాత తొలిసారి నగరంలో గణేశ్ నిమజ్జనం జరుగుతుంది, భక్తులకు, నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను కోరారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ఏర్పాట్ల



పద్మాక్షి గుండం వద్ద మేయర్, కమిషనర్

పనులు ముమ్మరం చేయాలని సూచించారు. ప్రధాన రహదారులకు మరమ్మతులు, అన్ని కూడళ్లలో లైటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ అబ్దుల్ రహ్మాన్, మత్స్యశాఖ ప్రాంతీయ సంచాలకుడు శ్రీనివాస్, ఏసీపీలు శోభన్‌కుమార్, సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల్లో చెత్త వేస్తే జరిమానా

**కార్పొరేషన్, న్యూస్‌టుడే:** మహా నగరంలోని వ్యాపార, వాణిజ్య కూడళ్లు, రహదారులు, మురుగుకాలువల్లో చెత్తను పడేస్తే జరిమానాలు విధిస్తామని మహా నగరపాలక సంస్థ ఉప కమిషనర్ ఇంద్రసేనారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ఆదేశానుసారంగా కాజీపేట, హన్మకొండ, వరంగల్ త్రినగరాల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గురువారం సాయంత్రం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వరంగల్ ప్రాంతంలోని ఎస్వీఎన్‌రోడ్, ఎంజీఎం రోడ్, పాతబీటుబజారుల్లో చెత్తను బయట పడేసిన వ్యాపారుల నుంచి రూ.9100 వసూలు చేసినట్లుగా తెలిపారు.

# బంజారాకాలనీలో రోడ్డు నిర్మిస్తాం..

## రూ.28లక్షలు మంజూరు: మేయర్ నన్నపునేని నరేందర్



సభలో మాట్లాడుతున్న నగర మేయర్ నన్నపునేని నరేందర్

భీమారం, సెప్టెంబర్06: గ్రేటర్ వరంగల్ పరిధిలోని బంజారకాలనీలో రోడ్డును నిర్మిస్తామని, అందుకు రూ.28 లక్షల నిధులను మంజూరు చేశామని నగర మేయర్ నన్నపునేని నరేందర్ తెలిపారు. 54 వ డివిజన్‌లో పురిగుట్ట (బంజార కాలనీ)లోని సాయి సేవాట్రస్టు అనాథ ఆశ్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే రమేశ్ తనయుడు అరూరి విశాల్ జన్మదిన వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకలో మేయర్ నరేందర్ పాల్గొని ఎమ్మెల్యే రమేశ్, విశాల్‌లతో కలిసి ఆశ్రమ బాలలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ నరేందర్ మాట్లాడుతూ బంజార కాలనీతో పాటు శివాలయం నుంచి వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ వరకు రోడ్డు నిర్మించేందుకు నిధులను మంజూరి చేస్తామని హామీ ఇచ్చారు. విలీన గ్రామాలను అభివృద్ధి చేసేందుకు అధిక నిధులను వెచ్చిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రమేశ్ మాట్లాడుతూ కాలనీలోని రోడ్ల స్థితిపై ఆగస్టు30న కథనం ప్రచురితమైందని గుర్తుచేశారు. ఆ రోడ్డు దుస్థితిని మేయర్ చూసేందుకే తన కుమారుడి పుట్టిన రోజును బంజారకాలనీలో నిర్వహించానని అన్నారు. రోడ్డుకు నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. తన కుమారుడు ప్రజాసేవ చేయాలన్నదే తన కోరికన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుగులోత్ రాజునాయక్, సిరంగి సునీల్‌కుమార్, వెంకటేశ్వర్లు, సరోత్తమరెడ్డి, హసన్‌పర్తి ఎంపీపీ సుకన్య రఘు, జడ్పీటీసీ సుభాష్, కేయూ ఇన్‌స్పెక్టర్ ఎస్ఎం అలీ, టీఆర్ఎస్ నేతలు ఉదయ్‌కుమార్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, వెంకట్రాజం, రమేశ్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, రమేశ్‌నాయక్, మహేందర్‌నాథ్, జీవన్, రమేశ్‌యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

Wed, 07 September 2016
epaper.namasthetelangaana.com/c/13023390

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



సదస్సులో మాట్లాడుతున్న సంధ్య

పోచమ్మమైదాన్ : ప్రతిఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బల్దియా ఇన్‌చార్జి ఎంహెచ్‌ఓ సాధనాల సంధ్య అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణపై ఎల్లంబజార్‌లోని మహబూబియా పంజేతన్ కాలేజీలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్పొరేటర్ రిజ్వానా షమీం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు సయ్యద్ మసూద్, ఆకారపు మోహన్, హసన్, కబీల్, సుశీల్‌గౌడ్, ఉజ్వల, విమల, కౌసర్, జానకి దేవి, శ్రీదేవి, ఉషా, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఉపేందర్, ప్రిన్సిపాల్ యాకూబ్‌అలీ పాల్గొన్నారు. అలాగే నగరంలోని 28, 29 డివిజన్లలోనూ అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఇన్‌చార్జి ఎంహెచ్‌ఓ సంధ్య హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు యెలుగం లీలావతి, కావటి కవిత, టీఆర్ఎస్ నాయకులు యెలుగం సత్యనారాయణ, బస్వరాజు కుమారస్వామి, కొక్కుల సతీష్, పురుషోత్తం, ప్రశాంత్, శోభ, పద్మ, సీఈఓ రమ, హెల్త్ ఇన్‌స్పెక్టర్ రవి, కలకోట్ల భాస్కరాచారి, కర్ర కంటి కుమార్, సతీష్, స్వర్ణలత పాల్గొన్నారు.

Thu, 08 September 2016
epaper.sakshi.com/c/13086600